వినయ్‌కు మెరుగైన వైద్యం అందిస్తా : కేటీఆర్


మిగతా 2లో..


# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం, 18 అక్టోబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8







## నిరసనల సందర్భంగా మహిళలపై లైంగిక హింస..



- ఢిల్లీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు మహిళా సంఘాల ర్యాలీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 :** సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు, సర్‌కు వ్యతిరేకంగా కొద్ది రోజులుగా ఢిల్లీలో ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. సీజేపీతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, ఇండియా బ్లాక్, ఇతర విద్యార్థి సంఘాలు ఇందులో పాల్గొంటున్నాయి. ఈ ఆందోళనల్లో భారీగా మహిళలు కూడా పాల్గొంటున్నారు. అయితే, వీరిలో చాలామందిపై లైంగిక దాడి, హింస జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి.సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు, సర్‌కు వ్యతిరేకంగా కొద్ది రోజులుగా ఢిల్లీలో ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. సీజేపీతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, ఇండియా బ్లాక్, ఇతర విద్యార్థి సంఘాలు ఇందులో పాల్గొంటున్నాయి. ఈ ఆందోళనల్లో భారీగా మహిళలు కూడా పాల్గొంటున్నారు. అయితే, వీరిలో చాలామందిపై లైంగిక దాడి, హింస జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి.

## గోదావరి-కావేరి లింకు ముసుగులో
# నీటి వాటాకు గండి!

- గోదావరి-కావేరి లింకు ముసుగులో తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం
- ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశ ఎజెండాగా జీసీ లింకు
- ఆ ముసుగులో బనకచర్ల ప్రాజెక్టుకు ప్రణాళికలు
- కృష్ణానదీ జలాల్లోనూ రాష్ట్రానికి తీరని అన్యాయం
- కాంగ్రెస్ నిర్వాకంతో మన ప్రాజెక్టులకు ముప్పు
- బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్ నిప్పులు



**హైదరాబాద్, అక్టోబర్ 17 :** గోదావరి-కావేరి లింకు ముసుగులో బనకచర్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని వివరించారు. ఇటు గోదావరి, అటు కృష్ణాలో తెలంగాణ నీటి వాటాలకు ఎసరు పెడుతున్నారని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలకు తీరని ముప్పు వాటిల్లుతున్నా ఇక్కడి రేవంత్‌రెడ్డి సర్కార్ మాత్రం మొద్దునిద్రలో ఉన్నదని నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి శనివారం ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఢిల్లీలో నవంబర్ 3న ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశం నిర్వహించను న్నదని, ఎజెండాను అన్ని రాష్ట్రాలకు పంపిందని వివరించారు. అందులో గోదావరి-కావేరి లింకును చేర్చారని, ఆ ముసుగులో తెలంగాణపై పెద్ద కుట్రకు తెరతీశారని వివరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం కుకిన పేనులా పడున్న తెలంగాణ ద్రోహులంతా ఇవ్వాళ మళ్లీ నిద్రలేచారని, కుట్రలకు పాల్పడుతున్నారని హరీశ్ ధ్వజమెత్తారు. జీసీ లింకును ఇచ్చంపల్లి, సమ్మక్క సాగర్ నుంచే చేపట్టాలని తాము అధికారంలో ఉన్నప్పుడు పట్టుబట్టామని, ఆ ప్రతిపాదనలకు అనుగుణంగా అన్ని రాష్ట్రాలతో ఎంవోయూకు సైతం ఎన్‌డబ్ల్యూడీఏ సిద్ధపడిందని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కొత్తకుట్రలు ప్రారంభమయ్యాయని, గత ప్రతిపాదనలను కేంద్రం పక్కకు నెడుతున్నదని ధ్వజమెత్తారు. అక్టోబర్ మిగతా 3లో..

## యూనిఫామ్‌లో డ్యాన్సులపై డీజీపీ సీరియస్



- చర్యలకు హెచ్చరిక

వివరాలు 2లో..

## నీళ్లు ఎత్తకపోవడంతోనే వరంగల్‌లో కరువు



- బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు

వివరాలు 2లో..

## గ్రేటర్ నోయిడాలో ఘోర విషాదం..



- ఐదుగురి ప్రాణం తీసిన నూడుల్స్, టీ!

వివరాలు 2లో..

## 'వెన్నుపోటు' కాంగ్రెస్‌తో కలిసి పనిచేయం..



- సీజేపీ నిరసనలకు స్టాలిన్ మద్దతు
- సీజేపీ నిరసనలకు స్టాలిన్ మద్దతు

**చెన్నై, అక్టోబర్ 17:** ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా రాజకీయ నిరసనలకు నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నుంచి దూరం పాటిస్తూనే ఓటర్లజాబితా ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు డీఎంకే తన మద్దతును ప్రకటించింది. శనివారం మిగతా 3లో..

## పనులు చేయకుంటే మేమే ధర్నాకు దిగుతాం..

- కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజల సమస్యల కోసం సుప్రీంకోర్టే స్వయంగా ధర్నాకు దిగు తామని చెప్పడం సంచలనం రేపింది. 'ఢిల్లీ హైకోర్టు ప్రధాన గేటు ముందు ఫుట్‌పాత్ లేదు. రోడ్డు దాటేందుకు క్రా సింగ్ లేదు. పాదచారులకు భద్రత లేదు. వెం టనే రోడ్డు భద్రతా చర్యలు పూర్తి చేయాలి. నవంబర్ 25లోపు పనులు పూర్తికాకపోతే హై కోర్టు ప్రధాన గేటు ముందు మేమే ధర్నాకు దిగు తాం. పని పూర్తయ్యే వరకు ఇంటికి కూడా వెళ్లం' అని సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. హైకోర్టు ముందు రోడ్డు భద్రతా చర్య లపైధర్మాసనం అధికారులు తీరును తప్పుబట్టింది. మిగతా 3లో..

## బతుకమ్మ నిమజ్జనానికి బోరుబావుల నీరే దిక్కు!

వివరాలు 2లో..

## రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ వినియోగం 325 మిలియన్ యూనిట్లు

- జెన్‌కో కేంద్రాల నుంచి 115 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
- సీఎం రేవంత్‌రెడ్డికి సీఎండీ నివేదిక



**హైదరాబాద్, అక్టోబర్ 17 :** రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో మూడోవంతుకుపైగా తెలంగాణ జెన్‌కో కేంద్రాల నుంచే సరఫరా అవుతోంది. రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ వినియోగం 325 మిలియన్ యూనిట్లకు చేరగా, ఇందులో జెన్‌కో విద్యుత్ కేంద్రాలు 115 మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. తద్వారా రాష్ట్ర మొత్తం విద్యుత్ అవసరాల్లో సుమారు 36 శాతాన్ని జెన్‌కో తీరుస్తోంది.ఈ మేరకు జెన్‌కో పనితీరు, విద్యుత్ ఉత్పత్తి వివరాలతో ఆ సంస్థ సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నివేదిక సమర్పించారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో జెన్‌కో కేంద్రాల నుంచి అందుతున్న విద్యుత్ కీలకంగా మారింది.రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో సింగరేణి సంస్థ 25 మిలియన్ యూనిట్లు, కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలు 64 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను అందిస్తున్నాయి. వీటితోపాటు జెన్‌కో కేంద్రాల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. ఈ వనరుల ద్వారా లభించే విద్యుత్ పోను మిగిలిన అవసరాలను బయటి సంస్థల నుంచి కొనుగోలు చేసి భర్తీ చేస్తున్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో జెన్‌కో పాత్ర, ఉత్పత్తి సామర్థ్యం, విద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాలను సీఎండీ నివేదికలో వివరించారు.

## కోల్‌కతా నవరాత్రుల్లో విషాదం..



- 17 మంది దుర్మరణం
- కోల్‌కతా నవరాత్రుల్లో విషాదం
- దుర్గా మండపంలో తొక్కిసలాట

**కోల్‌కతా, అక్టోబర్ 17:** కోల్‌కతా దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో తీవ్ర విషాదం నెల కొంది. ఉత్తర కోల్‌కతాలో ఏర్పాటు చేసిన దుర్గా మండపంలో శనివారం సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో 17 మంది భక్తులు మరణించగా, 40 మందికి పైగా గాయప డ్డారు. సప్తమిని పురస్కరించుకుని దుర్గా మాతకు పూజలు ఆచరించడానికి పెద్దయెత్తున భక్తులు రావడంతో ఒక పక్క వర్షం పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఈ విషాదం చోటుచేసుకుంది. శారదా పార్క్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గా మండపంలో ఈ తొక్కిసలాట చోటుచేసుకుందని పోలీసులు చెప్పారు.ఒక పక్క వర్షం మిగతా 3లో..

## పోలీసుల దాష్టీకాలపై కదం తొక్కిన మహిళలు..




- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17:** సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో జరిపిన నిరసనల సందర్భంగా మహిళలు, ట్రాన్స్‌జెండర్ నిరసనకారుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై మహిళా సంఘాలు మండిపడ్డాయి. నిరసనల్లో పాల్గొన్న మహిళలను లైంగికంగా వేధించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీ వీధుల్లో కదం తొక్కారు. 'మీరు మమ్మల్ని మిగతా 3లో..

బలగం TV BALAGAM
balagamtv100@gmail.com

# నీళ్లు ఎత్తకపోవడంతోనే వరంగల్‌లో కరువు

- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు



హైదరాబాద్, అక్టోబర్ 17 : తెలంగాణలో నెలకొన్న కరువుకు వాతావరణ పరిస్థితుల కంటే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు, ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.దేవాదుల ప్రాజెక్టులో పది మోటార్లు నడిపే అవకాశం ఉన్నప్పటికీ కేవలం మూడు మోటార్లతోనే నీటిని ఎత్తుతున్నారని హరీశ్‌రావు అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిసినా, ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. దేవాదుల ద్వారా నీటిని ఎత్తి వరంగల్ జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులను నింపి ఉంటే కరువు పరిస్థితులు వచ్చేవి కావని పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో సమ్మక్క బ్యారేజీని నిర్మించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా సుమారు 300 రోజులపాటు నీటిని ఎత్తుకునే అవకాశం కల్పించామని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం నమోదైనా పంటలు సాగవుతున్నాయని, అక్కడి నీటి నిర్వహణను తెలంగాణ ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్‌రావు ఆరోపించారు.

# రూ.280 కోట్ల రహదారి పనులపై చిట్టెం పాదయాత్ర



హైదరాబాద్, అక్టోబర్ 17 : మక్తల్--నారాయణపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శనివారం పాద యాత్ర చేపట్టారు. మక్తల్ నుంచి నారాయణపేట జిల్లా కేం ద్రం వరకు సుమారు 30 కిలోమీటర్లు నడిచి, రహదారి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేయనున్నా రు.గుంతలమయంగా మారిన ప్రధాన రహదారిపై ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహ దారిని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) పద్ధతిలో నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.280 కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రులు ప్రకటించారు. అయినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గతంలో ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డితో పాటు మంత్రులు కూడా రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ముందుకు సాగడం లేద ని చిట్టెం రామ్మోహన్‌రెడ్డి విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలోనూ ఈ పనులకు శంకుస్థాపన జరిగిం దని గుర్తు చేశారు. రహదారి నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ చేపట్టిన పాద యాత్ర అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేసి, పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేయనున్నారు.

# థార్ కార్ల రేసింగ్ బీభత్సం.. మహిళ మృతి



హైదరాబాద్, అక్టోబర్ 17 : యువకుల నిర్లక్ష్యపు కార్ల రేసింగ్ ఓ మహిళ ప్రాణాన్ని బలిగొంది. రెండు థార్ కార్లతో రేసింగ్ చేస్తూ బైక్‌ను ఢీకొట్టడంతో షహేనా బేగం (40) అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె భర్త షాకీర్ తీవ్రంగా గాయపడగా, కుమార్తె ఆయారాకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో చోటుచేసుకుంది.షాకీర్ తన భార్య, కుమార్తెతో కలిసి బంధువు వివాహానికి వెళ్లి బైక్‌పై తిరిగి వస్తుండగా.. అమిస్తాపూర్ యూపీఎస్ పాఠశాల సమీపంలో రెండు థార్ కార్లు వారి వాహనాన్ని ఢీకొట్టాయి. ప్రమాదంలో షహేనా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. షాకీర్‌కు కాళ్లు, చేతులు విరిగి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం అనంతరం ఒక కారు అక్కడి నుంచి వెళ్లిపోగా, మరో కారును స్థానికులు పట్టుకున్నట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుల ప్రమాదకర డ్రైవింగ్ కారణంగా ఓ కుటుంబంలో విషాదం నెలకొనడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వినయ్‌కు మెరుగైన వైద్యం అందిస్తా : కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 17 : బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 13 ఏళ్ల బాలుడు కర్నె వినయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. బాలుడికి అవసరమైన మెరుగైన వైద్యం అందించేందుకు ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన ఆదినారాయణ, అనిత దంపతుల కుమారుడైన వినయ్.. కేటీఆర్‌ను కలవాలని, ఆయనతో ఫొటో దిగాలని కోరుకున్నాడు. ఈ విషయాన్ని స్థానిక నేతలు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన కేటీఆర్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. కేటీఆర్ బాలుడిని ఆప్యాయంగా పలకరించి, ఎనిమిదో తరగతి చదువుతున్నట్లు తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, వైద్యం తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. వినయ్ తల్లిదండ్రులకు కూడా భరోసా ఇచ్చి, బాలుడికి మెరుగైన వైద్యసహాయం అందేలా ప్రయత్నిస్తానని తెలిపారు.

# బతుకమ్మ నిమజ్జనానికి బోరుబావుల నీరే దిక్కు!



హైదరాబాద్, అక్టోబర్ 17 : బతుకమ్మ పండుగ వేళ వరంగల్ జిల్లా ఆరేపల్లిలో నీటి కొరత తీవ్రంగా కనిపించింది. సద్దుల బతుకమ్మ నిమజ్జనం కోసం ఎస్సారెస్పీ కాలువలో నీరు లేకపోవడంతో గ్రామస్తులు బోరుబావుల నుంచి నీటిని తోడి కాలువలోకి మళ్లిస్తున్నారు.ఆరేపల్లిలో బతుకమ్మ నిమజ్జనం చేసే ఎస్సారెస్పీ కాలువ ఎండిపోవడంతో స్థానికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నారు. కాలువకు 300 నుంచి 400 మీటర్ల దూరంలో ఉన్న రెండు బోరు బావుల నుంచి మూడు రోజులుగా నీటిని తోడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మరో రెండు రోజులపాటు నీటిని నింపి కనీసం నాలుగు అడుగుల మేర నీటి మట్టాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.గతంలో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా కాలువల్లో నీటి ప్రవాహం పెరిగి చెరువులు నిండేవని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం నీటి కొరత కారణంగా బతుకమ్మ నిమజ్జనానికీ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో నీటి లభ్యత, సాగునీటి నిర్వహణపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నూడుల్స్, టీ తిన్న ఐదుగురి మృతి



హైదరాబాద్, అక్టోబర్ 17 : ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. రబూపురా ప్రాంతంలోని నగ్లా శ్రీ పదమ్ గ్రామానికి చెందిన మహేశ్ (37), ఆయన భార్య లలిత (35), పిల్లలు లడ్డూ (11), మిష్టి (7), సాక్షత్ (3) శనివారం ఉదయం మృతిచెందారు.కుటుంబ సభ్యులు రాత్రి భోజనంలో నూడుల్స్ తిన్న అనంతరం టీ తాగినట్లు మహేశ్ తల్లి పోలీసులకు తెలిపారు. ఆహారం కలుషితం కావడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, వైద్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం, ఇతర పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాతే మరణాలకు అసలు కారణం వెల్లడికానుంది.

# కీసర సీఐపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు



హైదరాబాద్, అక్టోబర్ 17 : ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో కీసర సీఐ అరకపల్లి ఆంజనేయులుపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరో కేసు నమోదు చేసింది.శనివారం సీఐ నివాసంతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు చెందిన నాలుగు ఇళ్లలో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మిర్యాలగూడ, హాలియా ప్రాంతాల్లో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి సహా పలు ఆస్తులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు.అధికారుల ప్రాథమిక లెక్కల ప్రకారం నగదు, బంగారం, వాహనాలు, గృహోపకరణాలు తదితర ఆస్తుల విలువ రూ.2.28 కోట్లుగా ఉన్నట్లు పేర్కొన్నారు. వీటి వాస్తవ మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.గత నెల 17న పోలీస్ స్టేషన్‌లో రూ.5 లక్షల లంచం తీసుకుంటూ ఆంజనేయులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. తాజాగా ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యోగం పేరుతో లైంగికదాడి



హైదరాబాద్, అక్టోబర్ 17 : వాచ్‌మెన్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ మహిళను నమ్మించి, ఆటోలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.రాయదుర్గం ప్రాంతంలో నివసించే మహిళ ఈ నెల 15న రాత్రి స్థానికంగా ఓ కల్లు కాంపౌండ్ వద్ద ఉండగా, 22 ఏళ్ల యువకుడు ఆమెకు పరిచయమయ్యాడు. జూబ్లీహిల్స్‌లో వాచ్‌మెన్ ఉద్యోగం ఉందని నమ్మబలికి ఆటోలో తీసుకెళ్లాడు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 51లోని స్టీల్ బ్రిడ్జి దాటిన తర్వాత నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడి పరారయ్యాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు




హైదరాబాద్, అక్టోబర్ 17 : అహ్మదాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విమానంలో బాంబు ఉన్నట్లు భద్రతా సిబ్బందికి సమాచారం అందడంతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.విమానాశ్రయానికి చేరుకున్న విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించి బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అయితే విమానంలో ఎలాంటి బాంబు లభించకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన విమానాశ్రయ అవుట్‌పోస్టు పోలీసులు బెదిరింపు సమాచారం వెనుక ఉన్నవారిని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు.

# సీఎంఆర్ ధాన్యం మాయంపై విజిలెన్స్ నజర్



హైదరాబాద్, అక్టోబర్ 17 : కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ధాన్యం నిల్వలు, ప్రభుత్వానికి బియ్యం అప్పగింతల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న దాడుల్లో భాగంగా శనివారం గద్వాల జిల్లాలోని పలు రైస్ మిల్లులను తనిఖీ చేశారు.కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ ధాన్యం మాయమైనట్లు ఆరోపణలు రావడంతో అధికారులు నిల్వలు, రికార్డులు, ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యం వివరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. తనిఖీల నేపథ్యంలో కొందరు మిల్లు యజమానులు అందుబాటులో లేకుండా పోయినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. తనిఖీలు పూర్తయిన తర్వాత ధాన్యం నిల్వల్లో తేడాలు, బాధ్యుల వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# యూనిఫామ్‌లో డ్యాన్సులపై డీజీపీ సీరియస్

- చర్యలకు హెచ్చరిక




హైదరాబాద్,అక్టోబర్ 17 పోలీసు యూనిఫామ్ ధరించి డ్యాన్సులు చేయడం, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొనడంపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించినట్లు సమాచారం. యూనిఫామ్‌లో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఇటీవల కొందరు పోలీసులు యూనిఫామ్‌లో డ్యాన్సులు చేస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసుల క్రమశిక్షణపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పోలీసు యూనిఫామ్ బాధ్యత, అధికారం, క్రమశిక్షణకు ప్రతీక అని, దాని గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు ఉద్యోగిపై ఉందని డీజీపీ స్పష్టం చేసినట్లు సమాచారం. శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

బలగం TV BALAGAM
balagamtv100@gmail.com

# గోదావరి-కావేరి లింకు ముసుగులో నీటి వాటాకు గండి!

7న కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు చంద్రబాబు లేఖ రాశారని, గోదావరి-కావేరి లింకును పోలవరం నుంచి చేపట్టాలని, ఎజెండాలో చేర్చాలని కోరారని, అందుకు అనుగుణంగానే ప్రస్తుతం ఎన్‌డబ్ల్యూడీఏ ఎజెండాలో ఆ అంశాన్ని పొందుపరిచారని ఆక్షేపించారు.జీసీ లింకు ముసుగులో పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టును ముందుకు తీసుకుపోయి, గోదావరి జలాలను అక్రమంగా ఆంధ్రాకు తరలించేందుకు విష కూటమిలా తయారయ్యారని, కోవర్టు రేవంతు తెలంగాణ నీటి హకులను నిండా ముంచుతున్నాడని మండిపడ్డారు. తొలుత గోదావరిలో 200 టీఎంసీలు తీసుకుపోయేందుకు పోలవరం-బనకచర్లను, ఆపై నల్లమలసాగర్‌ను తెరమీదికి తెచ్చారని, బీఆర్ఎస్ హెచ్చరికలతో ఆ ప్రాతిపదనలపై వెనక్కి తగ్గారని వివరించారు. ఇప్పుడు రూటు మార్చి కేంద్రం అండతో గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట బనకచర్లకు మార్గం సుగమం చేసుకునేందుకు మూడో ప్రతిపాదనకు సిద్ధమయ్యారని వరించారు.పోలవరం నుంచి బొల్లపల్లి, నాగార్జునసాగర్, సోమశిల ద్వారా కావేరికి నీళ్లు తరలించే ప్రణాళికలు సిద్ధం చేశారని, ఇది మొత్తంగా తెలంగాణ నదీజలాలను కబళించే కుట్ర అని వివరించారు. పోలవరం నుంచి కావేరికి నేరుగా కలిపే అనుసంధానంలో తెలంగాణను లేకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటివరకు నీళు న్నా.. నీటి హకులున్నా రేవంత్ ప్రభుత్వం వినియోగించలేదని, ఇప్పుడు చంద్రబాబు ఏకంగా నీటి హకులే లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## ‘వెన్నుపోటు’ కాంగ్రెస్‌తో కలిసి పనిచేయం..

డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన జరిగిన పార్టీ ఎంపీల సమావేశంలో తమ రాజకీయ వైఖరిని స్పష్టం చేశారు.సర్ విషయంలో కాంగ్రెస్, అధికార టీవీకే పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయని ఆరోపిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని, సర్‌ను రద్దు చేయాలని, బ్యాలెట్ పేపర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేయాలని ఈ సమావేశం తీర్మానించింది. శుక్రవారం చెన్నైలో నిరసనలో పాల్గొన్న అనంతరం డీఎంకే ఉప ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ పార్టీ నాయకురాలు కనిమొళి కరుణానిధి ఈ ప్రకటనలు చేశారు.

# కోల్‌కతా నవరాత్రుల్లో విషాదం..

పడుతున్నా భక్తులు పెద్దయెత్తున రావడంతో ఈ ఘటన జరిగిందని తెలిపారు. మృతుల్లో 13 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. క్షతగాత్రులను కోల్‌కతా మెడికల్ కాలేజీ దవాఖానకు తరలించారు. పోలీసులు, విపత్తు నిర్వహణ, ఫైర్ బ్రిగేడ్ అధికారులు ఘటనా స్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. మండప నిర్వాహకులు కూడా బాధితులకు సహాయం అందించారు. ఘటనా స్థలి అంతా అంబులెన్స్‌ల సైరన్‌లు, బాధిత కుటుంబాల ఆర్తనాదాలతో నిండిపోయింది.పెద్దయెత్తున తొక్కిసలాట చోటుచేసుకోవడంతో పలువురు స్పృహతప్పి పడిపోయారని, దీంతో బాధితుల బంధువులు వారిని బైక్‌లపై దవాఖానలకు తీసుకుని పోయారని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు రెండూ ఇరుకుగా ఉన్నాయని, సరైన లైటింగ్ లేదని, ఈ ఘటనలో తన కుమార్తె, మనవరాలు గాయపడ్డారని మరో బాధితుడు తెలిపారు. బాధితులకు సమాచారం అందించడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక ఉచిత హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. తొక్కిసలాట ఘటన తర్వాత మండప నిర్వాహకులు ప్రవేశాన్ని నిలిపివేసి లైట్లను ఆర్పివేశారు. ఈ ఘటన ఎలా జరిగిందో అర్థం కావడం లేదని మండప పూజా నిర్వాహకులు బికాస్ దాస్ తెలిపారు. శనివారం రాత్రి 7.40 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## పోలీసుల దాష్టీకాలపై కదం తొక్కిన మహిళలు..

భయపెట్టగలరేమో కానీ.. మమ్మల్ని మౌనంగా ఉంచలేరు’ అని నినదిస్తూ ప్ల కార్డులు, బ్యానర్లు చేత ధరించిన మహిళలు గురుద్వారా బంగ్లా సాహిబ్ నుంచి ఢిల్లీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు ర్యాలీ జరిపారు.ఆందోళన సందర్భంగా పోలీసులు అణచివేత, దౌర్జన్యాలకు పాల్పడ్డారని, లింగవివక్షను ప్రదర్శించారని వారు ఆరోపించారు. నిర్బంధంలోకి తీసుకున్న మహిళలపై పోలీస్ బస్సుల్లో, నిర్బంధ కేంద్రాల్లో కూడా లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్నారు. ఆందోళనకారుల పట్ల కుల, మత వివక్షతో కూడా వ్యవహరించారన్నారు. పోలీసుల దాష్టీకాలపై ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినా వారు తీసుకోలేదని మహిళా సంఘాల నేతలు ఆరోపించారు. ఇవన్నీ మహిళల గళాన్ని అణచివేయడానికి జరిగే స్త్రీద్వేషపూరిత చర్యలేనని వారు మండిపడ్డారు. ఈ ఆందోళనలో ఐద్వా, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ, ఏఐపీడబ్ల్యూ, ఏఐఎంఎస్ఎస్, ఏఎల్ఐఎఫ్‌ఏ, ఏఐసీసీడబ్ల్యూడబ్ల్యూ, ప్రగతిశీల మహిళా సంఘటన్, పురోగమి మహిళా సంఘటన్ తదితర మహిళా సంస్థలు పాల్గొన్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసి శాంతి ఒప్పందంపై సంతకం చేయమని కోరినట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో సీజేపీ నిర్వహిస్తున్న ‘లెహ్రా దో తిరంగా’ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా శుక్రవారం తన నివాసం వద్ద దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 10న తాను సమర్పించిన శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలపై దీప్కేను శనివారం ఉదయం అరెస్టు చేశారు.మరో శాంతి ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత దీప్కేను విడుదల చేసినట్టు ఢిల్లీ పోలీసులు తెలిపారు. దీప్కేను శనివారం స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్(ఎస్ఈఎం) కోర్టు ముందు హాజరుపరిచారు. ఇలాఉండగా లెహ్రా దో తిరంగా నిరసన ప్రదర్శనకు ముందు శుక్రవారం అదుపులోకి తీసుకున్న ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరాను శనివారం తెల్లవారుజామున విడుదల చేశారు.

## సీఎం రేవంత్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



హైదరాబాద్, అక్టోబరు 17 : సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు శుభాకాం క్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆడబిడ్డల ఆరాధనకు బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమన్నారు. తీరొక్క పూలతో, ఘనమైన బతుకమ్మలతో ఆడబిడ్డలంతా ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ వేళ ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు మాజీ సీఎం కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## గెలుపు ధ్రువపత్రం జారీలో జాప్యమెందుకు..?



### కార్మికశాఖ తీరుపై ఆర్టీసీ జేఏసీ ఖండన

హైదరాబాద్, అక్టోబరు 17 : ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల గెలుపు ధృవపత్రం జారీలో ఎందుకు జాప్యం జరుగుతుం దని ఆర్టీసీ జేఏసీ ప్రశ్నించింది. గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మిక శాఖ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని శనివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్, టీఎంయూ, ఎన్ఎంయూలతో కూడిన జేఏసీ కూటమి ఘన విజయం సాధించిందని, అయి నా, గెలుపు ధృవీకరణ పత్రం జారీలో కార్మికశాఖ తీవ్ర జాప్యం చేస్తుందని మండి పడింది.ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి కార్మికశాఖ తమకు అడ్డంకులు సృష్టిస్తూనే ఉందని జేఏసీ ఆరోపించింది. గెలుపు ధృవీకరణ పత్రాన్ని తక్షణమే జారీ చేయాలని జేఏసీ డిమాం డ్ చేసింది. ఈ విషయంలో కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఆర్టీసీ జేఏసీ కోరింది.

# వాడీవేడిగా మున్సిపల్ సాధారణ సమావేశం

### అక్రమ లేఅవుట్లు, రిజిస్ట్రేషన్లపై చర్చ



కోరుట్ల, అక్టోబరు 17 : కోరుట్ల మున్సిపల్ సాధారణ సమావేశం వాడీవేడిగా సాగింది. పట్టణంలోని అక్రమ లేఅవుట్లు, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్ల అంశంపై సభ్యుల మధ్య చర్చ జరిగింది. శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అధికారులు ఆరు అంశాలతో కూడిన ఎజెండాను సభ్యుల ముందుంచగా, ఐదు అంశాలకు ఆమోదం తెలిపారు.పట్టణంలోని సర్వే నంబర్ 1490, సబ్ డివిజన్లలో అనధికార లేఅవుట్లు, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ల వల్ల మున్సిపాలిటీకి నష్టం కలిగే అవకాశాలపై బీజేపీ సభ్యుడు కస్తూరి లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఈ అంశంపై బీఆర్ఎస్ కౌన్సిలర్ కమిషనర్ రాఘవేంద్ర, చైర్‌పర్సన్ వసంతకు వినతిపత్రం అందజేశారు. అనుమతులు లేని లేఅవుట్ల వ్యాపారాన్ని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు. సమావేశంలో వైస్ చైర్మన్ మహ్మద్ షాహిద్, అధికారులు పాల్గొన్నారు.

## నేడు సద్దుల బతుకమ్మ.. పూల మార్కెట్ కిటకిట

### చుక్కలనంటిన పూల ధరలు



కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 17 : సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం నిర్వహించనున్న పండుగ కోసం మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చేందుకు సిద్ధమయ్యారు. జిల్లా కేంద్రంతోపాటు డివిజన్లు, గ్రామాలు, మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు వేడుకలకు ఏర్పాట్లు చేశారు. పండుగ నేపథ్యంలో నగరంలోని పూల మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రెండు రోజులుగా పూలకు గిరాకీ పెరగడంతో ధరలు భారీగా పెరిగాయి. తంగేడు, గునుగు పూల ఐదు చిన్న కట్టలు రూ.100కు పైగా విక్రయిం చారు.పట్టుకుచ్చుల పెద్ద కట్ట రూ.80 నుంచి రూ.90 వరకు పలికింది. చేమంతి పూలు 50 గ్రాములకు సుమారు రూ.80 ధర పలికాయి. ఇతర పూలను కూడా అధిక ధరలకు విక్రయిం చారు.టవర్, అమరవీరుల స్తూపం, మార్కెట్ రోడ్, శనివారం అంగడి ప్రాంతాల్లో రద్దీ పెరిగింది. పూల కొనుగోళ్లతో రహదారులపై ట్రాఫిక్‌కు అంత రాయం ఏర్పడటంతో వాహనదారులు, పాదచా రులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పండుగ కావ డంతో ధరలు అధికంగా ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో పూలు కొనుగోలు చేస్తున్నామని ప్రజలు తెలిపారు.

## విద్యుత్, సాగునీటి సమస్యలు పరిష్కరించాలి



- రాఘవపూర్ సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

పెద్దపల్లి రూరల్, అక్టోబరు 17 : వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతోపాటు సాగునీటిని సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు, రైతులు శనివారం రాఘవపూర్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు, రైతు సంఘాల నాయకులు నిరసనలో పాల్గొన్నారు. తరచూ విద్యుత్ కోతలు విధించడంతో వ్యవసాయ మోటార్ల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోళ్లలో తూకం పేరుతో రైతులకు నష్టం జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణరెడ్డి, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో సందడి



### ధర్మపురి నుంచి కోరుట్ల వరకు పండుగ శోభ

హైదరాబాద్, అక్టోబర్ 17 : జిల్లాలోని పలు పట్టణాలు, గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు, దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ధర్మపురిలో మహిళలు, యువతులు, చిన్నారులు గోదావరి నది వద్ద బతుకమ్మ ఆడుతూ సంప్రదాయ పాటలు ఆలపించారు. అనంతరం బతుకమ్మలను నదిలో నిమజ్జనం చేశారు.కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ జువ్వాడి నర్సింగరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయికల్ మున్సిపల్ కార్యాలయంలోనూ పాలకవర్గ సభ్యులు, మహిళలు బతుకమ్మ ఆడి సందడి చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.పెగడపల్లి మండలం రాజారాంపల్లి, కీచులాటపల్లి గ్రామాల కూడలిలో గ్రామస్థులు 13 ఏళ్లుగా కలిసికట్టుగా దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామాల మధ్య ఐక్యతను చాటుతున్నారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పల్లకిసేవలు నిర్వహించారు.

## పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ అశోక్‌కుమార్ తనిఖీ



పెగడపల్లి, అక్టోబరు 17 : దుర్గా నవరాత్రి, దసరా ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. శనివారం పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ అమలు తీరును పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యమిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. రాత్రివేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ కుమారస్వామి ఉన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసనకు దాసరి మమతారెడ్డి సంఘీభావం



పెద్దపల్లి రూరల్, అక్టోబరు 17 : జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆమె హాజరై సంఘీభావం తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో నిరంతరం సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని, వారి న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

### వాకింగ్ చేస్తున్న ముగ్గురిని ఢీకొట్టిన బొలెరో




సూర్యాపేట జిల్లా, అక్టోబరు 16 : సూర్యాపేట మండలం బాలెంల స్టేజి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వాకింగ్ చేస్తున్న ముగ్గురిని బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో గుర్రం సైదు లు అక్కడికక్కడే మృతి చెందగా, నాగరాజు ఆస్పత్రిలో చికిత్స పొం దుతూ మరణించారు. తీవ్రంగా గాయపడిన గొల్ల జానయ్యను సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు.ప్రమాదం అనం తరం వాహనాన్ని ఆపకుండా డ్రైవర్ వెళ్లిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం మిర్యాలగూడలో వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బలగం TV BALAGAM


# ట్రంప్ కు ఢిల్లీ నిరసనలసెగ..



### పోలీసుల తీరును ప్రశ్నించాలని ఒత్తిళ్లు..!

ఢిల్లీలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోసం గత కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న నిరసనలపై అంతర్జాతీయంగా చర్చ జరుగుతోంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారత్ లో ఈ నిరసనల వెనుక ఏం ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అదే సమయంలో ఈ నిరసనల్ని అడ్డుకునేందుకు పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపైనా అంతర్జాతీయంగా విమర్శలు వస్తున్నాయి. చివరికి ఈ వ్యవహారం అగ్రరాజ్యం అమెరికాలోనూ (ఖూ) ప్రస్తావనకు వస్తోంది. దీంతో ట్రంప్ సర్కార్ పైనా ఒత్తిడి పెరుగుతోంది. భారత్ లో విద్యార్థుల నిరసనల్ని అణగదొక్కడానికి పోలీసులు వ్యవహరిస్తున్న విధానాలను ప్రశ్నించాలనే ఒత్తిడి ట్రంప్ సర్కార్ పై పెరుగుతోంది. తాజాగా ఆరుగురు డెమొక్రాట్ చట్ట సభ సభ్యులు (ఖూ ాఘుషఘునవతీం) ట్రంప్ ప్రభుత్వంలో విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో భారత పర్యటన సందర్భంగా ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా పోలీసుల తీరును ప్రస్తావించాలని కోరారు. ఇందులో ప్రమీలా జయపాల్, ఒమర్, జిమ్ మెక్‌గవర్న్, రషీదా త్లాయిబ్, ఎలియనోర్ హోమ్స్ నార్టన్, జీసస్ గార్సియా వంటి అమెరికా డెమొక్రటిక్ చట్టసభ్యులు ఉన్నారు. వీరు ఢిల్లీతో పాటు భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో విద్యార్థుల నిరసనల సందర్భంగా అదనపు బలప్రయోగంపై ఆందోళన వ్యక్తం చేయాలని విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను కోరారు. ఈ మేరకు వారు రూబియోకు లేఖ రాశారు.

# బంగ్లాదేశ్ మాదిరి కేంద్ర ప్రభుత్వం కూల్చివేతకు ప్లాన్ : రాజ్‌నాథ్ సింగ్





**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 :** దేశ రాజధానిలో కొన్ని రోజులుగా చోటు చేసుకుంటూ వస్తోన్న నిరసనలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇండియా బ్లాక్, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాక్రోచ్ జనత పార్టీలపై ఆరోపణలు గుప్పించారు. దేశంలో అరాచకాన్ని సృష్టించడానికి ప్లాన్ చేశాయని ధ్వజమెత్తారు. పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న హింసాత్మక పరిణామాల మాదిరిగానే భారత్‌లోనూ అశాంతిని రేపి అధికార మార్పిడికి ప్రయత్నిస్తోన్నారని విమర్శించారు. లక్నోలో కొద్దిసేపటి కిందటే ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం యువతను పావులుగా వాడుకుంటోన్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కొందరు రాజకీయ నాయకులు బంగ్లాదేశ్ నుంచి ప్రేరణ పొందారని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన తమ ప్రభుత్వాన్ని కూల్చివేయాలని బహిరంగంగానే పిలుపునిస్తోన్నారని దుయ్యబట్టారు. ఇటువంటి చర్యలు దేశ ప్రజాస్వామ్య పునాదులను తీవ్రంగా దెబ్బతీయడమే కాకుండా, శాంతిభద్రతలకు ప్రమాదకరంగా మారుతాయని హెచ్చరించారు. ఇండియా బ్లాక్ గానీ, కాక్రోచ్ జనత పార్టీ గానీ చేపట్టిన ఆందోళనలు ఎన్నికల సంస్కరణల కోసమో లేదా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగానో జరుగుతున్నవి కావని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ తరహాలో తమ ప్రభుత్వాన్ని కూలదోయడమే వారికి ముఖ్య ఉద్దేశమని అన్నారు. విపక్షాలకు యువత భవిష్యత్తుపై ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక గానీ, పట్టింపు గానీ లేదని ఆయన వ్యాఖ్యానించారు. కాక్రోచ్ జనత పార్టీ మద్దతుతో ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను దెబ్బతీసి, దేశంలో అశాంతి వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా అధికారాన్ని దక్కించుకోవడమే వారి ఏకైక ఎజెండా ఆరోపణలు చేశారు. ఈసీ వంటి రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రత, ప్రతిష్టను దిగజార్చేలా వ్యాఖ్యలు చేయడం, ప్రజాస్వామ్య ప్రక్రియలపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించడం బాధ్యతారాహిత్యమని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఎన్నికల ద్వారా కాకుండా వీధి పోరాటాల ద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూడటం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమని, ఇటువంటి రాజకీయ కుట్రల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే దేశ భద్రత, స్థిరత్వానికే ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుందని, వాటి పవిత్రతను కాపాడటమే తమ సిద్ధాంతమని వ్యాఖ్యానించారు. ఉత్తర ప్రదేశ్ రాజకీయ పరిస్థితుల గురించి ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమై దాదాపు 37 ఏళ్లు దాటిందని ఎద్దేవా చేశారు. సమాజ్‌వాదీ పార్టీ మద్దతు లేకుండా రాహుల్ గాంధీకి సొంతంగా రాయ్‌బరేలీ లోక్ సభ స్థానంలో గెలిచే సామర్థ్యం ఉందా అని సవాల్ విసిరారు. క్షేత్రస్థాయిలో సొంత బలం లేకపోయినా, ప్రాంతీయ పార్టీల పొత్తుల వల్లే కాంగ్రెస్ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోందని చురకలు అంటించారు.

# కాలినడకన దుర్గగుడికి వెళ్తోన్న భక్తులపై దూసుకెళ్లిన ట్రక్ : 13 మంది దుర్మరణం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 :** మధ్యప్రదేశ్ లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓ రోడ్డు ప్రమాదంలో 13 మంది భక్తులు దుర్మరణం పాలయ్యారు. సుమారు 39 మంది గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. ఫలితంగా మరణాల సంఖ్య మరింత పెరగొచ్చనే భయాందోళనలు వ్యక్తమౌతోన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ వేకువ జామున 1:30 గంటల సమయంలో గ్వాలియర్ జిల్లా ఛినోర్ సమీపంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మృతులందరూ కూడా అమ్మవారి భక్తులు. దసరా పండగను పురస్కరించుకుని కాలినడకన ప్రఖ్యాత శీతల్ మాతా ఆలయానికి వెళ్తున్న వాళ్లే. ఆలయానికి సమీపంలో వెళ్తోన్న భక్తులపై ధాన్యం బస్తాలతో నిండివున్న ఓ భారీ ట్రక్.. దూసుకెళ్లింది. ఈ ఘటనలో 13 మంది సంఘటన స్థలంలోనే దుర్మరణం పాలయ్యారు. ప్రమాద స్థలానికి అతి కొద్ది దూరంలోనే ఆలయం ఉంటుంది. నిజానికి.. భక్తులు భారీ సంఖ్యలో కాలినడకన ఛినోర్ మార్గంలో రాకపోకలు సాగిస్తోండటం, శీతల్ మాతా ఆలయంలో రద్దీ నేపథ్యంలో.. రాత్రివేళ భారీ వాహనాలకు అనుమతి లేదు. అక్కడ పోలీస్ చెక్ పోస్ట్ సైతం ఏర్పాటు చేశారు. క్రాస్ బ్యారికేడ్లనూ అమర్చారు. అనుమతి లేనందున ప్రమాదానికి కారణమైన ట్రక్‌ను చెక్ పాయింట్ వద్ద నిలిపివేశారు పోలీసులు. రోడ్డు వాలుగా ఉండటం వల్ల ఈ వేకువ జామున 1:30 గంటల సమయంలో ఒక్కసారిగా లారీ ముందుకు సాగింది. బ్యారికేడ్లను తొక్కుకుంటూ భక్తులపై దూసుకెళ్లింది. ఆ సమయంలో రోడ్డంతా భక్తులతో నిండిపోయి ఉంది. డ్రైవర్ లేకుండా ట్రక్ దూసుకుని రావడంతో దాన్ని ఎవ్వరూ కూడా అదుపు చేయలేకపోయారు. నేరుగా ఆలయం ప్రహరీగోడను ఢీ కొట్టి ఆగిపోయింది. దీంతో ఈ మార్గం మొత్తం రక్తసిక్తమైంది. భక్తుల హాహాకారాలతో నిండిపోయింది. గ్వాలియర్ జిల్లా కలెక్టర్ రుచిక చౌహాన్, ఎస్ఎస్పీ ధరమ్ వీర్ సింగ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితులను సమీక్షించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమించడంతో గ్వాలియర్ కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వాలుగా ఉన్న ప్రదేశంలో లోడెడ్ ట్రక్ ను నిలిపిఉంచడం వల్ల అది అదుపు తప్పి.. పల్లపు ప్రదేశం వైపు దూసుకెళ్లిందని, దీనికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు ధరమ్ వీర్ సింగ్ తెలిపారు.





# పిల్లలకు ఇంటర్నెట్ నిషేధం

## సుప్రీం కోర్టు సంచలన తీర్పు!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 :** చిన్నారుల డిజిటల్ భద్రత పేరుతో ఇంటర్నెట్ వాడకంపై పూర్తిస్థాయి నిషేధం విధించాలన్న డిమాండ్లను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దేశంలోని ప్రతీ పౌరుడికి డిజిటల్ కనెక్టివిటీ, ఇంటర్నెట్ యాక్సెస్ ఓ ప్రాథమిక హక్కు అని స్పష్టం చేసిన న్యాయస్థానం.. వయస్సు ఆధారంగా పిల్లలపై ఎలాంటి ఇంటర్నెట్ నిషేధం విధించలేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పునిచ్చింది. రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కు సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కీలక కేసును విచారిస్తూ రాజ్యాంగబద్ధమైన హక్కులను పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(జీవించే హక్కు), ఆర్టికల్ 19(1)(ఎ)(వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ) ప్రకారం ఇంటర్నెట్ ను ఉపయోగించడం ప్రతీ ఒక్కరి ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దలతో పాటు పిల్లలకు కూడా వారి వయస్సుతో సంబంధం లేకుండా ఈ రాజ్యాంగబద్ధమైన డిజిటల్ హక్కు వర్తిస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఆన్‌లైన్ ప్రపంచం నుంచి వారిని పూర్తిగా దూరంగా ఉంచడం వారిని పూర్తిగా దూరంగా ఉంచడం వారి విజ్ఞాన సమపార్జనకు, ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుందని వెల్లడించింది. నిషేధం పరిష్కారం కాదు.. ఆన్‌లైన్‌లో పిల్లల భద్రత ఆందోళనకరమే అయినప్పటికీ.. దానికి సంపూర్ణ నిషేధం ఏమాత్రం పరిష్కారం కాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో, తల్లిదండ్రులు సమన్వయంతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించింది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు తమ వద్ద కఠినమైన పేరెంటింగ్ కంట్రోల్ ఫీచర్లను అందించాలని ఆదేశించింది. పిల్లల లైంగిక వేధింపులు, దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను తక్షణమే గుర్తించి నివేదించడంతో పాటు ప్లాట్‌ఫారమ్‌ల నుంచి పూర్తిగా తొలగించే ఐటీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. సోషల్ మీడియా, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో పిల్లల ఆన్‌లైన్ యాక్సెస్, సెర్చ్ హిస్టరీ, కాంటాక్ట్ సెట్టింగ్‌లను నియంత్రించేందుకు ప్రత్యేకంగా చైల్డ్ మోడ్ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. డిజిటల్ ప్రపంచంలో రక్షణే ప్రామాణికం! కేవలం ఆంక్షలు విధించడం ద్వారా పిల్లలను సైబర్ నేరాల నుంచి కాపాడలేమని.. సరైన సాంకేతిక భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారా మాత్రమే వారిని సురక్షితంగా ఉంచగలమని సుప్రీంకోర్టు పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూనే పిల్లలకు సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



# న్యాయ వ్యవస్థను ఎవరూ బెదిరించలేరు

### రాహుల్ గాంధీపై సీజేఐ సూర్యకాంత్ ఫైర్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 :** దేశ రాజధానిలో నిరసనలపై విధించిన ఆంక్షలపై సుప్రీం కోర్టులో విచారణ చేపట్టింది. కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా 13 మంది ప్రతిపక్ష నాయకులు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఈ నెల 12 నాటి ఆందోళనలో రాహుల్ గాంధీ ప్రవర్తన, ఆయన వైఖరిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీనిపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఎస్ఐఆర్ విధానం, ఫామ్ 6లో తీసుకొచ్చిన మార్పుల రాజ్యాంగ బద్ధతపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోన్న విషయం తెలిసిందే. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు సైతం పట్టుబట్టాయి. ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత కొరవడిందని, అర్హులైన పౌరుల ఓటు హక్కుకు భంగం కలిగించేలా ఈ చర్యలు ఉన్నాయనేది ప్రతిపక్షాల వాదన. ఈ వ్యవహారంలో ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయా పిటీషన్లన్నింటిపైనా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చీతో కూడిన ధర్మాసనం సమక్షానికి వచ్చాయి. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అన్ని పిటిషన్లను ఒకే కేటగిరీ కింద కలిపి విచారిస్తామని, ధర్నా చౌక్, నిరసన ప్రదర్శనల ఆంక్షల అంశాన్ని ప్రత్యేక విచారణగా చేపడతామని తెలిపింది. పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులతో కలిపి విచారిస్తామని ధర్మాసనం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.





ఇండియా బ్లాక్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, కేంద్ర ప్రభుత్వం నుంచి సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తమ వాదనలు వినిపించారు. వాదనల సందర్భంగా విపక్షాలు లేవనెత్తిన అభ్యంతరాలపై వివరణ ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ న్యాయస్థానం ఆదేశించింది. విచారణ సందర్భంగా సీజేఐ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. వాదనల సందర్భంగా బెంచ్.. రాహుల్ గాంధీపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల 12న నిర్వహించిన సుప్రీంకోర్ట్ మార్చ్ లో ఆయన వైఖరి, వ్యాఖ్యల పట్ల సీజేఐ ఘాటుగా స్పందించారు. రాహుల్ గాంధీ ప్రవర్తన బెదిరింపు ధోరణిలో ఉందని వ్యాఖ్యానించారు. న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు.. అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. తన ప్రవర్తనపై రాహుల్ గాంధీ సంతృప్తికర వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్రానికి, ఈసీకి నోటీసులను జారీ చేసినంత మాత్రాన తాము ఎస్ఐఆర్ గానీ, జ్ఞానేష్ కుమార్ వైఖరిని గానీ తప్పు పట్టినట్టు కాదని సీజేఐ సూర్యకాంత్ తేల్చి చెప్పారు. అలా చేయడానికి కంటే ముందు.. ప్రతివాదుల వాదనలను వినాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అలాగే.. తదుపరి విచారణ తేదీ నాటికి పిటిషనర్లలో ఒకరి (రాహుల్ గాంధీ) ప్రవర్తన గురించి వివరణ తీసుకోదలిచామని కపిల్ సిబల్‌తో సీజేఐ అన్నారు.

# మల్లారెడ్డిపేటలో భక్తిశ్రద్ధలతో దుర్గా హోమం



● అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించిన భక్తులు

బలగం టీవీ, గంభీరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గా హోమాన్ని వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ హోమ కార్యక్రమం జరగడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకకల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటల సమృద్ధి కలగాలని భక్తులు ప్రార్థించారు. దుర్గాదేవి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ హోమంలో పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ఓడిబియ్యం సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది. ఇక్కడ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

● కలెక్టర్ గరిమ అగ్రవాల్



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ సంబురాలు శనివారం వైభవంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో. సమీకృత కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశా రు. సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి ఆడిపాడారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు. వివిధ శాఖల ఆద్వర్యంలో బతుకమ్మలు తీర్చిదిద్దారు. మొదటి బహుమతి జిల్లా వ్యవసాయ శాఖకు రాగా, రెండో బహుమతి రెవెన్యూ శాఖకు, మూడో బహుమతి శాఖకు ఎం పీ పీ ఎస్ తంగళ్లపల్లి కి వచ్చింది. ఈ సంద ర్భంగా విజేతరకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేసి.. అభినందించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ శు భాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా బతుకమ్మను అందంగా తీర్చిదిద్ది ఆడి పాడారని కొనియాడారు. వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించామని, ఆదివారం సిరిసిల్లలో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నామని వివరించారు. ముందస్తుగా అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, ఏంజెలా ఆల్ఫ్రెడ్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ సస్పెన్షన్




### విధుల్లో నిర్లక్ష్యం, థర్డ్ డిగ్రీ ఆరోపణల నేపథ్యంలో చర్యలు

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ మల్టీజోన్-1 ఐజీ, జోన్-3 రాజన్న ఇన్‌చార్జి డీఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు, థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలు రావడంతో ఎస్ఐ శ్రీకాంత్‌ను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశించారు.

## నితీశ్ కోసం తొమ్మిది హత్యలు చేశా..

### జేడీయూ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 17 : బీహార్‌లో జేడీయూ ఎమ్మెల్యే అనంత్‌కుమార్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి రాష్ట రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించారు. మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కోసం తొమ్మిది మంది ప్రాణాలు తీశానని ప్రకటించిన ఆయన కొద్ది సేపటికే యూటర్న్ తీసుకున్నాడు. మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఆ వ్యాఖ్యలు చేసినట్టు పేర్కొన్నాడు. 'నితీశ్ కోసం చేసిన తొమ్మిది హత్యల్లో నేనే సూత్రధారిగా వ్యవహరించాను' అంటూ ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని జేడీయూ పేర్కొంది. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో తన రాజకీయ విరోధి నీరజ్ కుమార్‌ను పార్టీ రంగంలోకి దింపడంతో ఆగ్రహంతో ఆయన ఈ ఆరోపణలు చేశాడు.నితీశ్ కుమార్‌తో నాకు చాలాకాలంగా పరిచయం ఉంది. అతనికి సహాయం చేయడం కోసం నేను తొమ్మిది హత్యలకు కారణమయ్యాను. ఆయన తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి కష్టాలు పడుతున్న సమయంలో ఆయనకు సహాయంగా ఉన్నాను' అని అనంత్‌కుమార్ తెలిపారు. ' తొమ్మిది హత్యలు చేసినట్టు సింగ్ ఒప్పుకున్నాడు. అయితే తర్వాత పార్టీ ఒత్తిడో, కేంద్రం బలవంతం మీదో ఆయన తన ప్రకటనను వాపసుతీసుకోవచ్చు. అంతమాత్రాన కరుడుగట్టిన క్రిమినల్ గ్యాంగులతో అంటకాగుతూ నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా పాలన సాగించిన విషయం నిజం కాకుండా పోతుందా?' అని ఆర్జేడీ నేత శక్తి సింగ్ యాదవ్ ప్రశ్నించారు.

# సూపర్ ఎల్‌నినో ముప్పు..

## యాసంగిలో వరి సాగు తగ్గించాలి

- తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులకు ప్రత్యేక అధికారి మహేష్ దత్ ఎక్కా ఆదేశాలు



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల : సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో నీటి ఎద్దడి, విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశాల నేపథ్యంలో ముందస్తు కార్యా చరణ ప్రణాళికలు రూపొందించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా అధికారులను ఆదేశించారు.కరీంనగర్ కలెక్టరేట్‌లో శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు చిత్రా మిశ్రా, బి. సత్య ప్రసాద్, కోయ శ్రీహర్ష, గరిమ అగర్వాల్‌తో కలిసి ప్రత్యేక అధి కారి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయం, విద్యుత్, నీటిపారుదల, తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, నీటి సంరక్షణ, ఉపాధి హామీ, మున్సిపాలిటీల్లో అమృత్ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు ప్రజెంటేషన్ల ద్వారా వివరాలు అందించారు.

### తాగునీటికి తొలి ప్రాధాన్యత

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా మాట్లాడుతూ తాగునీటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, యాసంగి 2026-27 సీజన్‌లో వరి సాగును తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని మహేష్ దత్ ఎక్కా స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలం వరకు ప్రజలకు తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి, కృష్ణా నదుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, కొత్తగా నీటి ప్రవాహాలు లేకపోతే అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిం చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.యాసంగి సీజన్‌లో వరి సాగుకు అవసరమైన నీరు అందుబాటులో ఉండకపోవచ్చని పేర్కొంటూ, గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి పరిస్థితులను వివరించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు. మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఆయిల్ పామ్, కూరగాయల సాగును ప్రోత్సహించాలని, అవసరమైన ప్రాంతాల్లో బిందు, తుంపర సేద్య పద్ధతులను వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే రైతులకు మార్కెటింగ్ పరంగా ఇబ్బందులు కలగకుండా చూడాలని, పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షిం చాలని సూచించారు. అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

### ఎనిమిది నెలలకు సూక్ష్మ ప్రణాళికలు

రానున్న ఏడు నుంచి ఎనిమిది నెలల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రత్యేక అధికారి సూచించారు. తాగునీటి అవసరాలు, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల స్థితి, విద్యుత్ వినియోగం, ప్రత్యామ్నాయ పంటలు, నీటి సంరక్షణ పనులపై ముందస్తు అంచనాలు రూపొందించాలన్నారు.రాబోయే నెలల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల సబ్‌స్టేషన్లపై ఒత్తిడి పెరిగి సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌కో పరిధిలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయడంతోపాటు ఓవర్‌లోడ్, సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్ఠం చేసి, రైతులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

### ఉపాధి హామీతో నీటి సంరక్షణ

నీటి సంరక్షణకు ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మహేష్ దత్ ఎక్కా సూచించారు. ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, బోరు రీచార్జ్ గుంతలు, కమ్యూనిటీ సోక్‌పిట్లు, పైకప్పులపై వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. కాలువల్లో పూడిక, పిచ్చిమొక్కలను తొలగించడం ద్వారా నీటి నిల్వ, ప్రవాహ సామర్థ్యాన్ని పెంచాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే నీటి సంరక్షణ ఆస్తులను అభివృద్ధి చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో అమృత్ పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేసి, వచ్చే వేసవిలో తాగునీటి అవసరాలకు ఉపయోగపడేలా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించడంతోపాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.యాసంగిలో శ్రీరామసాగర్ ప్రాజెక్టు నుంచి పంటల సాగుకు నీరు విడుదల చేసే అవకాశం లేదని, అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాల్సి ఉంటుందని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితిని సాధారణ పరిస్థితిగా కాకుండా, విపత్కర పరిస్థితులను ఎదుర్కొన్న తరహాలో సమష్టిగా ఎదుర్కోవాలని అధికారులకు సూచించారు.

### యాసంగిలో వరి సాగు 33 శాతం తగ్గింపు లక్ష్యం

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే ఏడు శాతం తక్కువగా 681.7 మి.మీ. వర్షపాతం నమోదైందని తెలిపారు. దిగువ మానేరు జలాశయంలో 15.452 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని వివరించారు.యాసంగి 2026-27 సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని 2,82,845 ఎకరాల నుంచి 1,89,063 ఎకరాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 93,782 ఎకరాల్లో వరి సాగును తగ్గించి, మొక్కజొన్నను 60,177 ఎకరాల్లో, పప్పుధాన్యాలను 8,737 ఎకరాల్లో, నూనెగింజలను 8,566 ఎకరాల్లో సాగు చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ఆయిల్‌పామ్, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని, సూక్ష్మ సేద్య పరికరాల కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

### జగిత్యాల జిల్లాలో 9 శాతం లోటు వర్షపాతం

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే తొమ్మిది శాతం తక్కువగా వర్షాలు కురిశాయని తెలిపారు. భీమారం, గొల్లపల్లి, ఇబ్రహీంపట్నం మం డలాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. కొన్ని మండలాల్లో దిగుబడులు తగ్గే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. భూగర్భ జలమట్టాలు గత ఏడాదితో పోలిస్తే సగటున 1.32 మీటర్లు లోతుకు వెళ్లాయని తెలిపారు. రాబోయే రెండు నెలల వరకు తాగునీటికి ఇబ్బందులు ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. పట్టణాల్లో తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేసినట్లు వివరించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తూ నీటి సంరక్షణ పనులను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు.

### పెద్దపల్లి జిల్లాలో సాధారణ పరిస్థితులు

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే ఐదు శాతం తక్కువగా 863 మి.మీ. వర్షపాతం నమోదైందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువ కాలం పొడి వాతావరణ పరిస్థితులు లేకపోవడంతో ప్రస్తుతం జిల్లాలో కరువు పరిస్థితులు లేవన్నారు. పంటలు సాధారణ స్థితిలో ఉన్నాయని, ప్రస్తుతం నీటి ఎద్దడి లేదని వివరిం చారు. యాసంగిలో నీటి వనరులు సరిపోని ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

### సిరిసిల్ల జిల్లాలోనూ వరి సాగు తగ్గింపు

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే ఐదు శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. మధ్య మానేరు జలాశ యంలో 23.42 టీఎంసీలు, దిగువ మానేరు జలాశయంలో 15.45 టీఎంసీలు,ఎగువ మానేరు జలాశయంలో 1.84 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నట్లు తెలిపారు.యాసంగి 2026-27 సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని 1,90,988 ఎకరాల నుంచి 1,27,180 ఎకరాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వరికి బదులుగా 23,162 ఎకరాల్లో మొక్కజొన్న, 2,370 ఎకరాల్లో శనగ, 3,320 ఎకరాల్లో వేరుశనగ సాగును ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఆయిల్‌పామ్, కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజూ 59.41 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కంట్రోల్ రూమ్‌లు, ప్రైవేటు ట్యాంకర్లను సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు నివారించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, సబ్‌స్టేషన్ల బలోపేతం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
రాబోయే వేసవిలో పశువులకు మేత, తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఉపాధి హామీ నిధులతో నీటి సంరక్షణ నిర్మాణాలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమీక్షలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్, మిషన్ భగీరథ, భూగర్భ జలాలు, మార్కెటింగ్, పశుసంవర్ధక, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడలో వైభవంగా పెద్ద బతుకమ్మ నిమజ్జనోత్సవం..

- మహిళల కోసం రూ.34 లక్షలతో ప్రత్యేక ఏర్పాట్లు 25 వేలకుపైగా బతుకమ్మల నిమజ్జనం..
- భక్తులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె హాజరు



బలగం టీవీ, వేములవాడ: ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను దేవతగా భావించి గౌరమ్మను కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శుక్రవారం పెద్ద బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడలో బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుమారు రూ.34 లక్షలతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మూలవాగు, చెక్‌డ్యామ్ సమీపంలో నిమజ్జనానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యుత్ దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. పట్టణంలోని 28 కాలనీల నుంచి 25 వేలకుపైగా బతుకమ్మలు నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు ప్రతీక అని, ప్రకృతితో మమేకమై జీవించాలనే సందేశాన్ని అందిస్తుందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ మహిళలు పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

### మహిళలకు అన్ని సౌకర్యాలు

పెద్ద బతుకమ్మ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహిళలు, భక్తులు, పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు, తాగునీరు, భద్రతతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా పండుగలు ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐక్యతను నింపాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనోత్సవానికి ఏర్పాటు చేసిన ఫౌంటెన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ప్రజా



ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటాపూర్ బైపాస్ మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదం

- స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు.. యువతికి తీవ్ర గాయాలు..
- మద్యం మత్తులో అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికుల ఆరోపణ..



బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ బైపాస్ రోడ్డులోని మూలమలుపు వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్కూటీపై వెళ్తున్న యువతిని వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి యువతిని ఆసుపత్రికి తరలించేందుకు సహాయపడ్డారు.

### సిరిసిల్ల నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదం..

స్థానికుల కథనం ప్రకారం.. గర్జనపల్లి గ్రామానికి చెందిన యువతి సిరిసిల్లలో బోరు మోటారు మరమ్మతు చేయించుకుని స్కూటీపై వెంకటాపూర్ బైపాస్ రోడ్డు మీదుగా స్వగ్రామానికి తిరిగి వెళ్తోంది. ఈ క్రమంలో వెంకటాపూర్ మూలమలుపు వద్దకు చేరుకోగానే నారాయణపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నడుపుతున్న కారు వెనుక నుంచి వచ్చి స్కూటీని బలంగా ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో యువతికి తలకు తీవ్ర గాయాలయ్యాయి.

### మద్యం మత్తులో డ్రైవింగ్ చేశాడని ఆరోపణలు..

ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు కారు నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నాడని, అతివేగమే ప్రమాదానికి కారణమని ఆరోపించారు. బైపాస్ రహదారులపై మూలమలుపుల వద్ద వాహనాలను అతివేగంగా నడపడం ప్రమాదాలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, డ్రైవర్ మద్యం సేవించిన విషయం అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

### సమయానికి అందని 108 అంబులెన్స్?

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువతిని ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసినప్పటికీ, అది అందుబాటులోకి రాలేదని సమాచారం. దీంతో అక్కడే విధుల్లో ఉన్న ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ దేవరాజు వెంటనే స్పందించారు. ఓ బీజేపీ నాయకుడి వాహనంలో గాయపడిన యువతిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించేందుకు సహకరించినట్లు తెలిసింది.ప్రమాద సమయంలో వేగంగా స్పందించి బాధితురాలిని ఆసుపత్రికి తరలించడంలో సహకరించిన హెడ్ కానిస్టేబుల్ దేవరాజుపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. అదే సమయంలో అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.వెంకటాపూర్ బైపాస్ మూలమలుపు వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని స్థానికులు సూచిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, బాధ్యులపై తీసుకునే చర్యలపై అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది.

# గల్ఫ్‌పై మిట్టపల్లి బతుకమ్మ పాట

- దుబాయ్‌లో ఘనంగా పాట ఆవిష్కరణ వేడుకలు






న్యూఢిల్లీ, అక్టోబర్ 17 : "ఎడారిలో తంగేడు వనమే మొలిసేనో" అంటూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిమళాన్ని గల్ఫ్ దేశాలకు తీసుకెళ్లే బతుకమ్మ పాట దుబాయ్‌లో ఘనంగా ఆవిష్కృతమైంది. అక్షర గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కోట కుమార్ (కేకే) ఈ పాటను నిర్మించగా, ప్రముఖ తెలంగాణ ప్రజాకవి, గాయకుడు మిట్టపల్లి సురేందర్ సాహిత్యాన్ని అందించారు. ప్రముఖ గాయని మంగ్లీ ఆలపించిన ఈ గీతానికి మదీన్ ఎస్కే నేపథ్య సంగీతాన్ని సమకూర్చారు. పొట్టచేత పట్టుకుని గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన తెలంగాణ కార్మికుల అన్నాచెల్లెళ్ల ఆవేదనను, పండుగ రోజున సొంత ఊరిలో కుటుంబ సభ్యుల మధ్య గడపాలనే ఆకాంక్షను ఈ పాట ప్రతిబింబిస్తుంది. బతుకమ్మ పండుగను స్వగ్రామంలో జరుపుకోలేక దూరంగా ఉంటున్న తెలంగాణ ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు ఈ గీతం మధుర జ్ఞాపకాలను అందించేలా రూపుదిద్దుకుంది.దూద్ సేమియా, సత్తు బెల్లం కలిపిన బంధాన్ని, ఖర్జూరపు తీపిని బతుకమ్మ పాటలోని మాధుర్యంతో మేళవిస్తూ రెండు మతాలు, విభిన్న సంప్రదాయాల మధ్య ఉన్న సామరస్యాన్ని ఈ గీతం చాటిచెబుతోంది. దుబాయ్ వేదికగా గల్ఫ్ గడ్డ నుంచి ప్రపంచానికి "హిందూ--ముస్లిం భాయ్ భాయ్" అనే సోదరభావ సందేశాన్ని బతుకమ్మ పాట రూపంలో వినిపించింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ స్ఫూర్తితో, గోల్కొండ కోట నుంచి బుర్జ్ ఖలీఫా వరకు ఏడు దేశాల అనుబంధాన్ని ఏడు రంగుల బతుకమ్మతో ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిట్టపల్లి స్టూడియో ద్వారా రూపొందించిన ఈ పాటను తెలం గాణతో పాటు గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ఆడబిడ్డలకు అక్షర గ్రూప్స్ చైర్మన్ కోట కుమార్ అంకితం చేశారు. ఈ వేడుకల్లో తెలంగాణ నుంచి వచ్చిన సంప్రదాయ డప్పు బృందా లు, ఒగ్గుడోలు బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దుబా య్‌తో పాటు అబుదాబి నుంచి పెద్ద సంఖ్యలో వలస కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

# మేం కూడా ధర్నాకు దిగుతాం



న్యూఢిల్లీ, అక్టోబర్ 17 : కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తాజాగా ఓ అసాధారణ హెచ్చరిక చేసింది. ఢిల్లీలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు జరుగుతున్న వేళ కేంద్రానికి సుప్రీంకోర్టు తాము ధర్నాకు దిగుతామంటూ హెచ్చరించింది. అయితే ఈ ధర్నా హెచ్చరిక వెనుక ఉన్న కారణం మాత్రం వేరు. ఢిల్లీ హైకోర్టు సమీపంలో సరైన ఫుట్‌పాత్, పాదచారుల క్రాసింగ్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం.. ఈ అసాధారణ హెచ్చరిక జారీ చేసింది.ఢిల్లీ హైకోర్టు వద్ద పాదచారుల కోసం మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలమవడంపై జస్టిస్ జేబీ పార్ధివాలా, జస్టిస్ కేవీ వినోద్ చంద్రన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. కేవలం కమిటీలను ఏర్పాటు చేయడం సరిపోదని, క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్రానికి స్పష్టం చేసింది. తదుపరి విచారణ తేదీకి ముందు ఈ సమస్య పరిష్కారం కాకపోతే, తమ న్యాయమూర్తులు కోర్టు ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేసే అవకాశం ఉందని తెలిపింది. అయితే అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) విక్రమ్‌జిత్ బెనర్జీని ఉద్దేశించి సుప్రీం న్యాయమూర్తులు ఈ హెచ్చరిక సరదాగా చేసినట్లు తెలుస్తోంది. పనులు పూర్తయ్యే వరకు తాము ఆ ప్రదేశాన్ని విడిచిపెట్టబోమని సుప్రీం న్యాయమూర్తులు తెలిపారు. "తదుపరి విచారణ తేదీలోగా మీరు ఫుట్ పాత్ పని పూర్తి చేయకపోతే, మేమిద్దరం (జడ్జీలు) ఢిల్లీ హైకోర్టు ప్రధాన ద్వారం వద్దకు వస్తాము, మీరు ఆ పని పూర్తి చేసే వరకు మేము ఇంటికి వెళ్ళము. అది ఖాయం. ధర్నా చేయడానికి అక్కడే కూర్చుంటాము" అంటూ జడ్జీలు వ్యాఖ్యానించారు. ఇకపై ఆలస్యాన్ని అంగీకరించబోమని, అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వ్యక్తిగతంగా పిలిపిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. జీవించే హక్కుకు హామీ ఇచ్చే ఆర్టికల్ 21, సంచార స్వేచ్ఛను కల్పించే ఆర్టికల్ 19(1)(డి) ప్రకారం, పాదచారులకు సురక్షితమైన ఫుట్‌పాత్‌లు అందుబాటులో ఉండటం ఒక ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు మరోసారి తేల్చిచెప్పింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో రోడ్లపై ఆక్రమణలు లేకుండా, సురక్షితమైన, స్పష్టంగా గుర్తించబడిన ఫుట్‌పాత్‌లు ఉండేలా చూడాలని కోర్టు ఆదేశించింది.

## త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎన్నికలు




న్యూఢిల్లీ, అక్టోబర్ 17 : మహబూబ్నగర్ నల్గొండ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ ఓటును నమోదు చేసుకోవాలని గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్ లో గల వివేకానంద పాఠశాల సమీపంలో ఓటర్ నమోదు కేంద్రాన్ని ఆమె ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పట్టబద్రులు ఓటు నమోదు చేసుకోవాలని పత్రాలను సైతం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి నాయకులు మేకల రాము యాదవ్ ,రామచెర్ల నర్సింగ్ ,చిట్టిబాబు ,రాంప్రసాద్ ,శంకర్,యాదగిరి,బాలరాజ్,యల్లం,విగ్నేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఐసీయూలో ఎల్‌కే అద్వానీ..!

### అపోలో ఆసుపత్రిలో చికిత్స..!



న్యూఢిల్లీ, అక్టోబర్ 17 : భారత మాజీ ఉప ప్రధాని, బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ (98) ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.ఇన్ఫెక్షన్ కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగు తున్నట్లు సమాచారం. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.అద్వానీ త్వరగా కోలుకోవాలని అభిమానులు, పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నారు.

## కేటీఆర్ దంపతులకు వివాహ రిసెప్షన్ ఆహ్వానం



### సన్ గ్రూప్ చైర్మన్ కళానిధి మారన్ దంపతులు..

బలగం టీవీ, హైదరాబాద్:సన్ గ్రూప్ చైర్మన్ కళానిధి మారన్, ఆయన సతీమణి కావేరి మారన్ తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన సతీమణి శైలిమను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 21న చెన్నైలో జరగనున్న తమ కుమార్తె కావ్య మారన్, సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరు కావాలని కేటీఆర్ దంపతులను ఆహ్వానించారు.

## బీటెక్ కాలేజీలో తీవ్ర విషాదం..



### లైటింగ్ సిస్టమ్ కూలి ఇద్దరు స్టూడెంట్స్ మృతి..పలువురికి గాయాలు

హైదరాబాద్, అక్టోబర్ 17 : హైదరాబాద్ నాదర్ గుల్ లోని MVSR ఇంజినీరింగ్ కాలేజీలో దసరా పండగ సందర్భంగా నిర్వహించిన దాండియా వేడుకల్లో తీవ్ర విషాదం నెలకొంది. దాండియా వేడుకల కోసం ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టమ్ ప్రమాదవశాత్తు కుప్పకూలిపోవడంతో ఇద్దరు స్టూడెంట్స్ మృతి చెందారు. మరో 15 మందికి గాయాలైనట్లు ఆదిబట్ల పోలీసులు తెలిపారు. మృతి చెందిన విద్యార్థినిని వనపర్తికి చెందిన సోనీగా గుర్తించారు. ఆమె బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నట్లు సమాచారం. మృతి చెందిన మరో విద్యార్థి వివరాలు తెలియాల్సి ఉంది. ఇక ఈ ఘటనలో సోనీ సోదరికి కూడా తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం అందుతోంది. దాంతో ఆమెను మరో ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఇక ఈ ప్రమాదంలో గాయపడిన విద్యార్థుల్ని ఎల్ బీ నగర్ లోని కామినేని ఆస్పత్రికి తరలించి వైద్య సాయం అందిస్తున్నట్లు స్పష్టం ఆదిబట్ల పోలీసులు స్పష్టం చేశారు. MVSR ఇంజినీరింగ్ కాలేజీ రాత్రిపూట ఒక్కసారిగా గాలివాన రావడంతో దాండియా ప్రోగ్రామ్ కోసం ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టమ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దాంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఆదిబట్ల పోలీసులు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే ఇక్కడకు చేరుకుని గాయపడిన విద్యార్థుల్ని సమీప ఆస్పత్రులకు తరలించామన్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఎల్ బీ నగర్ లోని కామినేని ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈ విషాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఈ ఘటనపై అటు విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. నిరసన వ్యక్తం చేస్తూ కాలేజీలోకి దూసుకెళ్లి ఫర్నీచర్ ను ధ్వంసం చేశాయి. ఇక ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆదిబట్ల పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు గల కారణాలపై విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.